

# ఆశ మిగిల్చిన నిరాశ

కె. వి. జె. మోహనరావు

రేడియోలో నా పేరు విన్పిస్తే ఎలా ఉంటుంది? అందులోను ఎవరైన లేడీ యనవున్సర్ నా నా నామాన్ని ఉచ్ఛరిస్తే ఇంకెంత బాగుంటుందో ?

నా పేరు రేడియోలో రావాలి.... అందరూ వినాలి ...ఎందరో అభినందించాలి. ఇలా అనుకోవటమేగాని ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం కన్పించలేదు.

గేయం వ్రాసి పంపాను. తిరుగు పోస్టులో వచ్చింది.

పత్రికలకు పంపాను. అదీ అంతే.

కథలు వ్రాసాను. సానుభూతి పత్రాలతో నన్ను చేరాయి మరలా! నాటికలు మీదకు మళ్ళించాను దృష్టి. కుటుంబ నియంత్రణ ఇతివృత్తంగా తీసుకున్నాను ధైర్యంగా ఎన్నో కలలుకంటూ పోస్టు చేశాను.

ఒకనెల... రెండు నెలలు . మూడు నెలలు దాటిపోయాయి. అంగీకరించారు కాబోలునని అనుకుంటుండగానే తిరిగి వచ్చింది నా నాటిక "వీడని బంధం."

ఆ రోజు నా ముఖం వాడిపోయింది నీరసించి పోయింది అయినా ఆశ చావలేదు. కథలు, గేయాలు, నాటికలు వ్రాస్తూనే ఉన్నాను. అవి నన్ను చేరుతూనే ఉన్నాయి.

"మీరు కోరిన పాటలు . ." పేర్లు దొంతర్లగా చదువుతున్నారు.

నేను ఒక పాట కావాలని వ్రాస్తే?.... నా పేరు వస్తుంది....! గబగబ అందరూ మెచ్చే ఒక పాట కావాలని వ్రాసి పడేశాను. ప్రతిరోజు ఆ కార్యక్రమం తప్పకుండా ఆది నుండి తుదివరకు వినేవాడిని కాని ఒక్కరోజు నాకు కావాలసిన పాట విన్పించలేదు. నా పేరు రేడియో వారు చెప్పనందుకు మనస్సులో బాధ పడ్డాను. ఆశ చావలేదు. కల్ప లతకు కార్డులు వ్రాస్తూనే ఉన్నాను. ఉభయ కుశలో పరికి ఉత్తరాలు వేస్తూనే ఉన్నాను, ఇంకా స్కెచ్‌లు, రూపకాలు పంపుతూనే వున్నాను.

పోస్టువాడికి అడ్రసు సుపరిచితమై పోయింది.

ఒక రోజు ఆకాశవాణినుండి జాబు వచ్చింది ..."నా కథను త్వరలో ప్రసారం చేయబోతున్నారట."

ఆ జాబును ఎన్నిసార్లు చదివాను? ఎంత ఆనందించాను.

నా కథ ప్రసారం అవుతున్న రోజు రానే వచ్చింది. గుండెంతా సంతోషంతో నిండి, కడుపులో ఆకలిలేదు. కన్పించిన మిత్రులందరికీ చెప్పాను. బంధువులకు విన్నవించాను. నా కథ ప్రసారమయ్యే కాలానికి గంట ముందుగానే రేడియో పెట్టాను.

సంగీతం . .అబ్బ ఎంత సేపు ... ఇంకెంతసేపు?—విసుగు.

"రచయితగా నా పేరు చెబుతారు.... తరువాత చక్కటి గొంతుతో కథకు ప్రాణం పోస్తారు....కథ విని చాలమంది

అభిప్రాయాలు వ్రాస్తారు నా పేరు అప్పుడు ఎన్నిసార్లు చెప్పుతారో, నేనే రెండు మూడు ఉత్తరాలు మారు పేర్లతో!' ఆలోచనలలో ఆనందం పొంగుతుంది.

"కొద్ది క్షణాలలో ప్రకటించిన కార్య క్రమం వింటారు " అని ఆకాశవాణి పలికింది అంతలో అంధకారం ఏర్ప డింది గదిలో కరెంట్ పోయింది మవునం వహించింది. బయటకు పరుగు తీశాను. ఎక్కడా కరెంట్ లేదు చీకటి ట్రాన్సిస్టర్ ఎవరింట్లో ఉందో ఆలోచించి, టార్చి తీసుకుని బయలుదేరే సరికి కథ ముగిసి మూడు నిమిషాలయి వుంటుందని గడియారం గుర్తు చేసింది.

కాళ్ళు కూలబడ్డాయి కాంతులు వెద జల్లుతూ కరెంట్ వచ్చింది రేడియో విరామ సంగీతం ఆలపిస్తోంది.




# శ్రీ బాలాజీ వైద్యశాల

డా॥ పి. కుమారస్వామి దేవర

ట్రావెలర్స్ బంగళారోడ్. ఫోన్; 5 5 1. తెనాలి (ఎ పి)

బ్రాంచి: 9-D. శివాజీ స్ట్రీట్. మద్రాసు–17

## దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము



హస్తప్రయోగం, అంగము చిన్నదగుట సంభోగకాలమందు అకస్మాత్తుగా కృశించుట. శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడూ కనివిని ఎరుగనంత వీర్య స్తంభనకల్గి హాయినిచ్చును అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినది.

(స్వస్థులు) ఉబ్బసము, (దమ్ము) బోదకాళ్ళు, కుష్టు. బొల్లి చర్మవ్యాధులు కడుపులో నొప్పి, చెవుడు. పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.